వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం, 14 ఆగస్టు , 2023

## అవోపా ఆధ్వర్యంలో వనభోజనాలు



**కరీంనగర్:** అధిక శ్రావణ మాసం సందర్భంగా కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పివి రామకృష్ణ, కొండూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం వనభోజనాలు ఏర్పాటు చేశారు. చొప్పదండి మండలం చాకుంట గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకొన్నారు. అనంతరం అవోపా సభ్యులకు ఎంటర్టైన్మెంట్ గా తంబోలా గేమ్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అవొప రాష్ట్ర సలహాదారుడు గంజి స్వరాజ్ బాబు, ఉపాధ్యక్షులు సామ నారాయణ, జోనల్ ఫైనాన్స్ సెక్రటరీ ఈశ్వర ప్రసాద్ హాజరై తంబోలా గేమ్ లో విజయ, కొండూరు శ్రీనివాస్, కొత్త ప్రకాశ్ గెలుపొందగా విజేతలకు బహుమతి ప్రదానం చేసారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొంజర్ల వెంకటేశం, దశరథం, కొత్త ప్రకాష్, కోశాధికారి చామ మహేష్, పట్టణ అధ్యక్షులు కట్కూరి సుధాకర్, సభ్యులు పర్లేర్ల గోపాల్ కిషన్, సుదర్శనం, శ్రీనివాస్ , కుటుంబ సభ్యులు వనభోజనంలో పాల్గొని ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. తిరుగు ప్రయాణంలో కోదండ రామాలయంను కుడా సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కోదాడ, ఆగస్టు 13(వాయిస్ టుడే ప్రతినిధి)** సూర్యాపేట జిల్లా కోదాడలో పరవళ్ళు తొక్కిన 50 ఏళ్ల స్నేహబంధం... ఘనంగా1972.73 టెన్త్ క్లాస్ జడ్.పి.హెచ్.ఎస్ కోదాడ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం... 50 ఏళ్ల అనంతరం పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో కలుసుకున్న బాల్య స్నేహితులు..... కొడుకులు, కోడళ్ళు,కూతుర్లు, అల్లుళ్ళు, మనవళ్ళు, మనవరాళ్లతో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో మిత్రులు.... తాత వయస్సు లో అలరించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం...... వాళ్లందరి వయస్సు 65 నుండి 75 సంవత్సరాలు వాళ్లంతా తాతలయ్యారు. పదవ తరగతి పూర్తి చేసిన 50 ఏళ్లు పూర్తయ్యాయి. అయినా బాల్య స్నేహితం మర్చిపోకుండా అందరికీ ఆదర్శంగా నిలిచే విధంగా కుటుంబ సభ్యులతో కలిసి పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. కోదాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1972..73 లో పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల అపూర్వ కలయిక ఇది. కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ బంకెట్ హాల్ ఆదివారం నిర్వహించుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో వీరంతా వయసును మరిచి చిన్నపిల్లల మాదిరిగా అరేయ్ ఒరేయ్ అనుకుంటూ ఉల్లాసంగా గడిపారు. చదువుకున్న రోజుల్లోని స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు పరిచయ కార్యక్రమంలో కుటుంబ సభ్యులను కుమారులను కోడళ్లను, కూతుర్లను తోటి మిత్రులకు పరిచయం చేసి ఆత్మీయ బంధాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా నాడు వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ఎక్బాల్, విద్యాసాగర్, వెంకటరెడ్డిలను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ 10, 15 ఏళ్లకే ఒకరికొకరు మర్చిపోతున్న ఈ రోజుల్లో 50 ఏళ్ల అనుబంధాన్ని గుర్తుంచుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇటువంటి ఆత్మీయ సమ్మేళనాలు అరుదుగా జరుగుతుంటాయని నిర్వహించిన నిర్వాహకులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పూర్వ విద్యార్థులు వంగవీటి రామారావు వేనే పల్లి సత్యనారాయణ, బండ్ల మదన్మోహన్ మర్ల రఘురామయ్య, సుబ్బారావు నారాయణ అనంత రాములు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంక్షేమ సంఘం ఏకగ్రీవ ఎన్నికలు

**అధ్యక్షునిగా చేరాల వెంకట్ స్వామి గౌడ్**

**మండల ప్రధాన కార్యదర్శిగా నిమ్మల తిరుపతి గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక**



**గంభీరావుపేట ఆగస్టు 13 (వాయిస్ టుడే ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల గౌడ సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొని తీర్మానించనైనది. ఎన్నిక కమిటీలో ఎన్నికల అధికారిగా ఎర్ర సత్యనారాయణ గౌడ్. పర్యవేక్షకులుగా మల్లుగారి నర్సాగౌడ్, ఎర్ర అం జగౌడ్, బి లక్ష్మీనారాయణ గౌడ్ వ్యవహరించారు గంభీరావుపేట మండలం గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా చేరాల వెంకటస్వామి గౌడ్ మండల ప్రధాన కార్యదర్శిగా నిమ్మల తిరుపతి గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా సిరిసిల్ల పరంధాములు గౌడ్ కొత్తపల్లి గారు, బిందె కృష్ణమూర్తి గౌడ్ లింగన్నపేట గారు, జంగంపల్లి శేఖర్ గౌడ్ సముద్ర లింగాపూర్ , అధికం దత్తాద్రిగౌడ్ గోరంటాలను మండల కార్యదర్శిగా: వేముల దేవాగౌడ్ కొల్లమద్ది గారు , తీగల నారా గౌడ్ మల్లారెడ్డిపేట గారు, పుల్లూరి దేవా గౌడ్ నాగంపేట , గున్నాల బిక్షపతి ముచ్చర్ల , అధికార ప్రతినిధులుగా: ఆకుల మురళీమోహన్ గౌడ్ దమ్మన్నపేట , వేముల యాదగిరి గౌడు శ్రీగాధ , లింగంపల్లి పరుశరాములు గౌడ్ గంభరావుపేట గార్లను . ఈసీ మెంబర్స్ గా ఎర్ర దేవా గౌడ్ సముద్ర లింగాపూర్, సింగారపు నాగరాజ్ గౌడ్ గంభీరావుపేటను ఏకగ్రీవంగా కోశాధికారిగా: లచ్చులగారి నాంపల్లి గౌడు, కొత్తపల్లి మరియు సహాయ కోశాధికా రిగా బొల్గాం నారా గౌడ్ సముద్రాలింగాపూర్ మండల సలహాదారుల కమిటీ: పాప గారి యాదగిరి గౌడ్ గంభీరావుపేట ను, ఎర్ర రామంజగౌడ్ సముద్ర లింగాపూర్ నాగపురి బుచ్చెల్లి బాలరాజు గౌడ్ కొత్తపల్లి , నాగపురి నాగరాజు గౌడ్ కొత్తపల్లి వేముల అంజాగౌడ్ కొలమద్ది, పాపన్నగారి దేవాగౌడ్ లింగన్నపేట ను లక్ష్మీపురం రాజు గౌడ్, గంభీరావుపేట , బబ్బుల రవీందర్ గౌడ్ మల్లారెడ్డిపేట ,మండల సోషల్ మీడియా కమిటీ: ఎర్ర చంద్రశేఖర్ గౌడ్ సముద్రాలింగాపూర్ , గౌరీ గారి నాగరాజుగౌడ్ గంభీరావుపేట , మొగులాల అజయ్ గౌడ్ మల్లారెడ్డిపేట , అన్నం శేఖర్ గౌడ్, దమ్మన్నపేట , నర్మల నవీన్ గౌడ్ గోరంటాల ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## పేదలకు వరం సీఎం సహాయనిధి

**ముధోల్ ఎమ్మెల్యే జి.విట్టల్ రెడ్డి**



**ముధోల్, ఆగస్ట్.13(వాయిస్ టుడే):** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని ముధోల్ ఎమ్మెల్యే జి. విట్టల్ రెడ్డి అన్నారు. ముధోల్లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం విజయలక్ష్మి 22000, మహమ్మద్ అత్తర్ 20000, హరిపా బేగంలకు రూ.10000ల సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తుందని వెల్లడించారు. ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి ద్వారా ఆదుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్, మాజీ పిఎస్ఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, ఎంపీటీసీ సరళ శ్రీనివాస్ గౌడ్, మండల రైతు బంధు అధ్యక్షులు రామ్ రెడ్డి, ఎంపిటిసి బండారి గంగాధర్, మాజీ సర్పంచ్ ఆరిఫ్, సీనియర్ నాయకులు రాజేశ్వర్, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగితే కఠిన చర్యలు

**జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**

**రోడ్డు ప్రమాదాల నివారణకే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు**



**జగిత్యాల జిల్లా బ్యూరో (ఆగష్టు 13,23)వాయిస్ టుడే:** జగిత్యాల జిల్లా లో గడిచిన ఏడు నెలల్లో బహిరంగ ప్రాంతాల్లో మద్యం సేవించిన 4140 మంది పై, మద్యం సేవించి వాహనలు నడిపిన 5220 మంది పై కేస్ లు నమోదు చేశామని,జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచడం జరిగిందని.ఇందులో భాగంగా గడిచిన ఏడు నెలల్లో 4140 మంది పై కేస్ లు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వ్యక్తులు, ప్రదేశాలపై స్థానిక ప్రజల నుండి సమాచారం సేకరిస్తున్నామని దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో లైటింగ్ తక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి మరింత సమర్ధవంతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని క్రమం తప్పకుండా గుర్తించడంతో పాటుగా పెట్రో కార్స్, పోలీస్ సిబ్బంది బహిరంగ ప్రాంతాలలో మద్యం సేవించి ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారి పట్ల కఠినంగా ఉన్నామని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు.గడిచిన ఏడు నెలల్లో జిల్లా వ్యాప్తంగా 5220 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన వారిపై 304-ఐపీసీ సెక్షన్ కింద కేసులు బుక్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతున్నారు.జిల్లా లో రోడ్డు ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా మరియు ట్రాఫిక్ అవేర్నెస్ కోసం రోడ్డు సేఫ్టీ డిజిటల్ స్క్రీన్ కలిగిన బస్ ను జిల్లా వ్యాప్తంగా ప్రదర్శనలు ఇస్తూ, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన, డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడిన వారిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తున్నాము అని అన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ

**ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి**

**జాతీయ భావనను చాటి చెప్పండి..**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..**



**కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 13( వాయిస్ టుడే):** ఆజాదిగా అమృత్ మహొత్సవ్ ముగింపు వేడుకలను పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ జాతీయ శాఖ పిలుపుమేరకు నా మట్టి నా దేశం ప్రోగ్రాంలో భాగంగా ఆదివారం బిజెపి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం లో కన్వీనర్ దూబల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీనీ నిర్వహించారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ తిరంగా ర్యాలీని బిజెపి జిల్లా అధ్యక్షుడు పట్టణంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో ప్రారంభించారు. ఎస్ ఆర్ ఆర్ కళాశాల నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా తెలంగాణ చౌక్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆజాదిగా అమృత్ మహొత్సవ్ ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని జాతీయపార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నా మట్టి నా దేశం ప్రోగ్రాంలో భాగంగా ఈనెల 13వ తేదీ నుండి 15వ తేదీ లోపు ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో జాతీయ జెండా ఎగరవేయాలని, ప్రదర్శించాలని కోరుతూ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా అన్ని నివాసాలు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమలు, విద్యాసంస్థలతో పాటు అన్ని ప్రాంతాల్లో ఆగస్టు 15న తేదీన జాతీయ జెండా ఎగురవేసి, జాతీయ భావనను చాటి చెప్పాలని కోరారు. వ్యక్తిగత అభిప్రాయలు, కుల ,మత, ప్రాంత అభిప్రాయ బేధాలకన్నా జాతీయ భావనే అత్యుత్తమన్నారు. ప్రతి ఒక్కరూ నా దేశం నా దేశం అని భావించినప్పుడే దేశ ప్రగతి సాధ్యమవుతుందన్నారు. దేశ పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో నడుచుకున్నప్పుడే మన స్వాతంత్ర సమరయోధుల ఆకాంక్షలు నెరవేరుతాయన్నారు. స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాల సందర్భంగా దేశ ఐక్యతకు దోహదపడే కార్యక్రమాలను విజయవంతం చేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ కొలగాని శ్రీనివాస్, కాసర్ల ఆనంద్, బాససత్యనారాయణ, తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, కళ్లెంవాసుదేవరెడ్డి, రాజేంద్రప్రసాద్, కటకం లోకేష్,రాపర్తి ప్రసాద్, కచ్చు రవి, రమణారెడ్డి, స్వామి, బోంతల కళ్యాణ్ చంద్ర, మామిడి రమేష్ చైతన్య, సుధాకర్ పటేల్, లాల మురళి, రతన్ కుమార్, సాయి కృష్ణ, పాదం శివరాజ్, వాసు, నాంపల్లి శ్రీనివాస్,పురం హరిశంకర్, క్రాంతికుమార్, ఉప్పరిపల్లి శ్రీనివాస్, మహేష్, చిట్టిబాబు పాల్గొన్నారు

## 14 నుండి 24 వరకు గాంధీ చిత్రం ఉచిత ప్రదర్శన

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు 13(వాయిస్ టుడే):** భారత స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా ఈ నెల 14 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు జిల్లాలోని సినిమా థియేటర్ లలో జాతిపిత మహాత్మాగాంధీ చలనచిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించుటకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022 లో వజ్రోత్సవాల ప్రారంభ సమయం లో కూడా విద్యార్థులలో జాతీయ స్ఫూర్తిని పెంపొందించే విధంగా గాంధీ చిత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉచితంగా ప్రదర్శించగా, జిల్లాలోని విద్యార్థులు వీక్షించారని, విద్యార్థులను థియేటర్ ల వద్దకు తీసుకెళ్ళి క్షేమంగా వారి గమ్య స్థానాలకు చేర్చడం జరిగిందని తెలిపారు. ముగింపు ఉత్సవాల సందర్భంగా కూడా దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో పోరాడిన జాతిపిత మహాత్మాగాంధీ జీవిత చరిత్రను తెలియజేసే గాంధీ చిత్రాన్ని కేవలం విద్యార్థులకు మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులు, సాధారణ ప్రజలు కూడా ఉచితంగా వీక్షించే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని, 14 వ తేదీన ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు గాంధీ చిత్ర ప్రదర్శన ఉంటుందని, 15 వ తేదీన ఇండిపెండెన్స్ డే సందర్బంగా, 20 వ తేదీన ఆదివారం కారణంగా చిత్ర ప్రదర్శన ఉండదని తెలిపారు. 16 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1.30 గంటలకు వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని, దియేటర్ ల నిర్వహకులు విద్యాశాఖ, రవాణా శాఖ, పోలీసు శాఖ సమన్వయంతో ఈ చిత్ర ప్రదర్శనలను నిర్వహించాలని తెలిపారు. పెద్దపల్లిలోని సంగీత, శ్రీనివాస (2) రెండు థియేటర్ లలో, గోదావరిఖనిలో గల రాజేష్, న్యూ అశోక, శ్రీనివాస, ఊర్వసి (4) థియేటర్ లలో జాతిపిత మహాత్మాగాంధీ చలన చిత్ర ప్రదర్శన ఉంటుందని, విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, సాధారణ ప్రజలు కూడా చిత్ర ప్రదర్శనను ఉచితంగా వీక్షించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

# గడపగడపకు కాంగ్రెస్

**పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు**



**పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు 13(వాయిస్ టుడే):** ప్రస్తుత టీఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగి వేసారి పోయారని, ప్రజల సంక్షేమం కోరే కాంగ్రెస్ పాలన వైపు మొగ్గుచువుతున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పేర్కొన్నారు. గట్టేపల్లి గ్రామం లో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ – పల్లె పల్లెకు విజ్జన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లిన ఆయనకు ప్రజలు స్వాగతించి బ్రహ్మ రథం పట్టారు. ఈ సందర్భంగా ప్రజల నుండి కాంగ్రెస్ పార్టీ కేంద్రం తో పాటు రాష్ట్రంలో కూడా అధికారం చేపట్టి ప్రజల బాగోగులు చూడాలని కోరుకుంటున్నారని తెలియజేశారు. గ్రామంలో ని కార్యక్రమం బ్లాక్ కాంగ్రెస్ నాయకులు దన్నాయక్ దామోదర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణుల తో భారీ ప్రజా స్పందన మధ్య కొనసాగింది. గడపకు కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర ద్వారా పార్టీ ముద్రించిన కరపత్రాలను ప్రజలం దరికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసి ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తా మని, రెండు లక్షల రైతు రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేస్తామని, 12వందలు ఉన్న గ్యాస్ ధర తగ్గించి 5వందలకే అందజేస్తామన్నారు. సీఎం కేసీఆర్ 9 సంవత్సరాల పాలనలో రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారిందని, సామాన్యు నికి రక్షణ లేకుండా పోయిందని, ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని ఆరోపించారు. కుటుంబ పాలన కొనసాగుతుం దని, నిత్యం అవినీతి అక్రమాల తో కూరుకుపోయిన ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా గుణ పాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురా వాలని విజయ రమణారావు కోరారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో నిత్యవసర ధరలు ఎలా ఉన్నాయో, నేటి ప్రభుత్వంలో ఎలా ఉన్నాయో ప్రజలు గమనించాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని ఇవ్వలేదని, కేజీ టు పీజీ విద్య అమలు కాలేదని, ఇంటికో ఉద్యోగం ఇవ్వలేదని, నిరుద్యోగ భృతి కూడా అమలు కాక విద్యార్థులు నిరుద్యోగ సమస్యతో సతమతమవుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే ఖాళీగా ఉన్నటువంటి ఉద్యోగాలు అన్నింటిని భర్తీ చేసి, నిరుద్యోగులను ఆదుకుంటామని, మహిళలకు పావలా వడ్డీ రుణాలను మంజూరు చేస్తామ న్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పాలన అస్తవ్యస్తంగా ఉందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మినుపాల ప్రకాష్ రావు, మాజీ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, చిలక సతీష్, రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న, అమిరిశెట్టి రాజలింగం, అమిరిశెట్టి తిరుపతి, కుమార్ కిషోర్, చింతల రాజు, దున్నపోతుల రాజయ్య, మోబిన్, నన్ను, మాజీ సర్పంచ్ కోడి కనకయ్య, తిరుపతి, మూల సత్యం, పెద్ద సంఖ్యలో చిన్న పెద్దల తోపాటు మహిళలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



**భారత జాగృతి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పెంట రాజేష్ పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు13(వాయిస్ టుడే) ఎలిగేడు మండల ర్యాకల్వేపల్లి గ్రామానికి చెందిన కోట నాగేష్ ప్రథమ సంవత్సరీకము కార్యక్రమానికి హాజరై, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.**

## సముద్ర లింగాపూర్‌లో జరిగే క్రికెట్ పోటీలకు క్రీడాకారులకు ఆహ్వానం



**గంభీరావుపేట ఆగస్టు 13 (వాయిస్ టుడే ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో ఎర్ర నరేష్ గౌడ్ మల్లారపు అక్షయ్ ఆధ్వర్యంలో ఆగస్టు15 రోజును పురస్కరించుకుని సముద్ర లింగాపూర్ లోని ఐకెపి సెంటర్లో క్రికెట్ పోటీలు నిర్వహించబడుతాయని ప్రతినిధులు తెలిపారు. నాలుగు జట్లు రాయల్ గౌడ్స్ , యస్ సి సూపర్ కింగ్స్, ఉప్పెరి వారియర్స్, బాగార్ టీం లు పాల్గొంటాయని, సర్పంచ్ మోతే రాజిరెడ్డి మొదటి బహుమతిగా ఐదు వేల పదహారులు, ద్వితీయ బహుమతి ఎర్ర కిషన్ గౌడ్ రెండు వేల పదహారులు మెమొంటోస్ ఉప సర్పంచ్ తాటికొండ దేవేందర్ లు క్రీడాకారులకు ప్రధానం చేస్తారని తెలియజేశారు. ఆసక్తి కలిగిన క్రీడాకా రులు పోటీలకు హాజరుకావాలని ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## కరెంట్ అఫైర్స్‌కి అడ్డా ప్రవీణ్ సార్ క్లాసెస్




**కరీంనగర్ జిల్లా, ఆగష్టు 13 (వాయిస్ టుడే):** కరెంట్ అఫైర్స్ క్లాస్ అంటే ప్రవీణ్ సార్ క్లాసెస్ అని పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే ప్రతి విద్యార్థి అనే మాట.. ప్రవీణ్ సార్ మొదట తన ప్రస్తావన కరీంనగర్ జిల్లా నుండి మొదలై క్రమంగా రెండు తెలుగు విద్యార్థులకు సుపరిచితం అయ్యారు. సార్ లో ఉన్న గొప్ప విషయం జూన్ 5, 2020 సంవత్సరంలో ఏ నోటిఫికేషన్ లేని టైంలో స్టార్ట్ చేసిన కరెంట్ అఫైర్స్ క్లాసెస్ నేటి వరకు కూడా ఏ ఒక్కరోజు కూడా క్లాస్ చెప్పకుండా ఉండలేదు. కరెంట్ అఫైర్స్ క్లాసెస్ తో యూట్యూబ్ లో ఓ సంచలనం సృష్టించుకున్నారు. తన పేరుతో ప్రవీణ్ సార్ క్లాసెస్ యూట్యూబ్ ఛానల్ పెట్టిన అనాది కాలంలోనే ఎక్కువ సబ్స్క్రైబర్స్ సాధించడంలో తనకు తానే సాటి. కరెంట్ అఫైర్స్ తో పాటు సోషియాలజీ, పోలిటీ క్లాసెస్ చెప్పడంలో సుపరిచితుడు. ప్రవీణ్ సార్ చాలా సందర్భాల్లో తనకు టీచింగ్ అంటే ఫ్యాషన్ చెప్పేవారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రవీణ్ సార్ అంటే తెలియని వారు ఉండరు. తన టీచింగ్ తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటున్నారు.

## కోరుట్లకు తరలి వెళ్లిన పద్మశాలీలు



**కోరుట్ల: ఆగస్ట్ 13(వాయిస్ టుడే):** కోరుట్లలో ఆదివారం నిర్వహించిన పద్మశాలీల యుద్ధ భేరి సభకు ముధోల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పద్మశాలీలు ఆదివారం రోజున తరలి వెళ్లారు. గ్రామాల నుండి ప్రత్యేక వాహనాల్లో యుద్ధభేరి సభకు పద్మశాలి సంఘం సభ్యులు, యువకులు తరలి వెళ్లారు. ప్రభుత్వానికి పద్మశాలీల సమస్యలను తెలపడంతో పాటు యుద్ధభేరీను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. తరలి వెళ్లిన వారిలో పద్మశాలి సంఘం అధ్యక్షులు, సభ్యులు, అభిమానులు, తదితరులు, ఉన్నారు.